


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 11 మే 2025 పేజీలు : 8


## ప్రజా పాలనలో
## పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

**పంచాయితీ, గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క**

**జగిత్యాల ప్రతినిధి :** తెలంగాణలో కొలువు దీరిన ప్రజా ప్రభుత్వంలో పంచాయితీ కార్యదర్శుల పాత్ర కీలకమని పంచాయితీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళన%శీ% హైదరాబాద్ లో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరుగగా రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు జరుగాలన్నా పంచాయతీ కార్యదర్శుల బాధ్యతేనని చెప్పారు. పల్లెల్లో పచ్చధనం, పరిశుభ్రతను కాపాడడమే కాకుండా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని సీతక్క వ్యాఖ్యనించారు. కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయన్నాయంటే కార్యదర్శుల వల్లేనని స్పష్టం చేశారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పల్లెలన్నీ స్వచ్ఛంగా ఉంచుతూ దేశవ్యాప్తంగా ఎన్నో అవార్డులను తీసుకొస్తునారని ఇది పంచాయతీ కార్యదర్శుల వల్లనే సాధ్యమైందన్నారు. కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఓ పి ఎస్ నుండి జే పి ఎస్ గా మార్చి కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. గ్రేడ్-4 కార్యదర్శుల 4ఏళ్ల ప్రోహిబిషన్ కాలాన్ని సర్వీస్ లోకి తీసుకోవాలని సూచించారు. మెడికల్, పి ఎఫ్ సౌకర్యం

-2లో

## అల్ఫోర్స్‌లో ఘనంగా ముగిసిన
## ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు






**చురకలు విలేఖరి, కరీంనగర్, మే, 10 :** కరీంనగర్ జిల్లా రథసారథి పరిపాలన అధికారి పామెల సత్పతి, కలెక్టర సారథ్యంలో కరీంనగర్ జిల్లాలో విద్యార్థులకు అనేక కార్యక్రమాలను రూపొందించడం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన అవకాశమని ఈ అవకాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉత్తమంగా ఉండాలని సిహెచ్.వి.ఎస్ జనార్దనా రావు , జిల్లా విద్యాధికారి, కరీంనగర్, వేణు గారు, మండల విద్యా ధికారి, రామడుగు, అశోక్ రెడ్డి , ఒలం పియాడ్ సమన్వయకర్త, తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షులు శ్రీ మనోహర్ రెడ్డి గారు, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి కరీంన గర్ జిల్లా విద్యాశాఖ మరియు అల్ఫోర్స్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో అగ్రగామిగా ఉండటమే కాకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇతరులపై పైచేయి సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో గణితం మరియు సైన్స్ శాస్త్రంలో పట్టు సాధించి అనేక కొత్త విషయాలను రూపొందించి విజయాలను మెరుగుపరచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించడం చాలా శుభపరిణామని ముఖ్యంగా నరేందర్ రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. జిల్లా

-2లో

## ఎస్సీ వర్గీకరణ అమలులో
## మంత్రి దామోదరది కీలకపాత్ర

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 10:** ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ రాష్ట్ర శాసనసభలో చట్టపరంగా శాసనం చేసి వర్గీకరణ ఫలాలు మాదిగ ఉపకులాలకు అందే విధంగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కీలకపాత్ర వహించారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజి గెస్ట్ హౌజ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ జరగకపోవడంతో మాదిగలకు, ఉపకులాలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ రాష్ట్ర శాసనసభలో చట్టపరంగా శాసనం చేసి వర్గీకరణ ఫలాలు మాదిగ ఉపకులాలకు అందే విధంగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కీలకపాత్ర వహించారని గుర్తు చేశారు. నేడు జగిత్యాలలో మంత్రి దామోదర రాజనర్సింహా పర్యటించనున్నారని, మెడికల్ కాలేజి, నర్సింగ్ కళాశాలల సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. నాయకులు కల్లెపెల్లి దుర్గయ్య, ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రత్నాకర్ రావు సేవలు
## నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 10 :** మాజీ మంత్రి రత్నాకర్ రావు సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారంమాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పద్మనాయక వెలమ సంక్షేమ సంఘంలో వారి విగ్రహానికి ఎమ్మెల్యే డా. సంజయ్, వెలమ సంఘ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ నాయకునిగా, వ్యక్తి గా చాలా గొప్ప వ్యక్తి అని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారని, తుది శ్వాస వరకు ప్రజా క్షేత్రం లో ఉన్నారన్నారు. నేటి యువత రత్నాకర్ రావు సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, సంఘం అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు, మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు, సుధాకర్ రావు, ఆనంద్ రావు, ప్రసాద్ రావు, శరత్ రావు, కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పాలకుర్తి) మే 10 :** యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక ఆత్మకు శాంతి కలగాలని పాలకుర్తి మండలం భామల నాయక్ మాజీ సర్పంచ్ బాదావత్ రాజు నాయక్ వేడుకున్నారు.పహల్గాం దాడికి ప్రతీకారంగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని పాకిస్తాన్ జరిపిన దాడుల్లో దేశ రక్షణ కొరకు అమరుడైన మన గిరిజన జాతి బిడ్డ ఎం మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని పాలకుర్తి మండలం భామల నాయక్ తండా కు చెందిన మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో గ్రామం లోని యువకులు, చిన్న పెద్ద ఆనే తేడా లేకుండా దాదాపుగా 150 మంది అందరు కలసి నివాళ్లు అర్పించి క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లాల్ సింగ్, కెల్డన్, సారయ్య, సమ్మయ్య, మంజి, & జైపాల్, బాలు, తిరుపతి, రవి, గణేష్, అంజి నాయక్, రాజేష్ & అత్యధిక సంఖ్యలో యువకులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమం అనంతరం జై జవాన్ జై కిసాన్ నినాదాలు పలుకుతూ దేశ ఐక్యతను చాటి చెప్పడం జరిగింది.

## వీర మరణం పొందిన జవాన్‌కు బీజేపీ నేతల ఘన నివాళి




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 10 :** భారత్ పాక్ కు జరుగుతున్న యుద్ధంలో ఆంధ్రప్రదేశ్ లోని సత్య సాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ వీర మరణం చెందడం పట్ల ఎల్లారెడ్డిపేట లోబీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు.మండల బీజేపీ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అనేక మంది బీజేపీ నాయకులు,కార్యకర్తలు మురళి నాయక్ కు నివాళులు అర్పిస్తూ దేశ రక్షణ కొరకు సైన్యంలో చేరిన మురళి భారత పాక్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి అసువులు బాయడం బాధాకరమని ఆయన వీర మరణాన్ని, దేశము కొరకు అందించిన సేవలను దేశ చరిత్రలో చిరకాలం నిలిచి ఉంటాయని కొనియాడారు.

## ఘనంగా గుండారం మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 10 :** కమాన్ పూర్ మండలం గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు జన్మదిన వేడుకలు శనివారం రాత్రి నిర్వహించారు.జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు వడ్లకొండ అభిరామ్ గరిగంటి విష్ణు ఆకుల ప్రశాంత్ తదితరులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేశారు. పలువురు ఆకుల ఓదెలకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.

# ప్రాచీన కళలను కాపాడుదాం : దుద్దిళ్ళ శ్రీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాటారం) మే 10 :** ప్రాచీన కలలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉంది అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు అన్నారు. మంథని నియోజకవర్గం లోన కాటారం మండలం గారేపల్లి చిరుతల రామాయణ కళబృందం వారిచే నిర్వహిస్తున్న చిరుతల రామాయణంలో నేడు శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని ప్రజలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ ప్రాచీన కళలను సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిమిద ఉందని అన్నారు .కాటారం మండలం గారేపల్లి లో చిరుతల రామాయణ నాటక ప్రదర్శన చేస్తున్న కళాకారులందరికీ అభినందనలు తెలిపారు.రామాయణం మహాభారతం మానవ జీవనం లో భాగమని.ఇలాంటి కళలు భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇటువంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్‌లో ఘనంగా ముగిసిన

# ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు

**మొదటి పేజీ తరువాయి....** కలెక్టర్ నిరంత పర్యవేక్షణ వలన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని రంగాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఈ అవకాశాలను విద్యార్థులందరూ ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రోత్సాహాన్ని కలిగించి విజయం వైపు పయనించే విధంగా తీర్చిదిద్దాలని చెప్పారు.మండల విద్యాధికారి వేణు గారు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సకాలంలో సద్వినియోగం చేసుకున్నట్లయితే విజయాలను చాలాసులువుగా సాధించగలుగుతారని చెప్పారు.అశోక్ రెడ్డి , ఒలంపియాడ్ సమన్వయకర్త, మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను ఎల్లప్పుడు కూడా అలసత్వం లేకుండా ఉపయోగించుకోవాలని మరియు వాటిలోని రహస్యాలు తెలుసుకొని ముందంజలో ఉండాలని కోరారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారి పిలుపు మేరకు మరియు వారి చేపడుతున్న పలు కార్యక్రమాలకు ఆకర్షితులై అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యను అందించడమే లక్ష్యంగా గత రెండు నెలల పైగా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇప్పించడం జరిగినదని మరియు నేటి వారికి పరీక్ష నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం చాలా గొప్ప విషయం అని చెప్పారు.8వ తరగతి విభాగంలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో 1.డి రాణా 2. వి.అర్జున్ 3. బి రాజేష్ 9వ తరగతి విభాగంలో1. ఆర్.శివ సాయి2. టి. తేజేశ్వర్ మరియు3. వి.సిరిచందన్ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు,

## ప్రజా పాలనలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి....** కల్పించాలని శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం జగిత్యాల జిల్లా పంచాయితీ కార్యదర్శులు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం. జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ,కోశాధికారి సిద్ధం సతీష్ కుమార్, నునావత్ రాజ్, హరీష్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పుడమి పుత్ర అవార్డుకు ఎంపికైన సాన రామకృష్ణారెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 10.** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ కు చెందిన పుడమిపుత్ర అవార్డుకు ఎంపికయ్యారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో చదువు మల్లారెడ్డి స్మారక ఉత్తమ రైతు పుడమిపుత్ర పురస్కారానికి జ్యూరీ కమిటీ ఎంపిక చేసినట్లు మధు ధర్మ రెడ్డి తెలిపారు. ఈ అవార్డు త్వరలోనే హైదరాబాద్ లో అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రామకృష్ణారెడ్డి ఎంపిక పట్ల నల్లవెల్లి శంకర్, జబ్బార్ ఖాన్, అనవేన లక్ష్మి రాజం, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రామకృష్ణారెడ్డిని ఎంపిక చేసిన మధు ధర్మ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## 14న ఐకెపి హమాలీల సమస్యలపై కలెక్టరెట్ ఎదుట ఆందోళన

### -బొట్ల చక్రపాణి పిలుపు



**చురకలు ప్రతినిధి కమలాపూర్ :** ఐకెపి హమాలీలకు తాడికట్టు మామూలు ఇచ్చి రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా ఒక బస్తాకు 70 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో జిల్లాలోని హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని హన్మకొండ జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. కమలాపూర్ మండల కేంద్రంలోని ఐకెపి హమాలీలను కలిసి ధర్నా కరపత్రాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఐకెపి లో పనిచేస్తున్న హమాలీలకు కనీస సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్నారు అలాగే వీరికి తాడుకట్టు మామూలు ఇవ్వడం లేదు. రైతుల నుండి బిల్లులు తీసుకోవాలని ప్రభుత్వం చెప్పడం ద్వారా రైతులకు హమాలీలకు అగ్రిమెంట్ల వద్ద గొడవలు జరుగుతున్నాయని ఆయన అన్నారు కావున రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే బస్తా కు 70 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం హమాలీలకు గుర్తింపు కార్డులు సంవత్సరానికి రెండు జతల బట్టలు ప్రమాద బీమా సౌకర్యం, ఈస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని అలాగే 50 సంవత్సరాలు పైబడిన హమాలీలకు 9 వేలు పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు హెల్పర్ బోర్డు ఏర్పాటు చేసి హమాలిలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వం ను కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎదుట జరిగే ధర్నాలో హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని చక్రపాణి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ మండల నాయకులు తిరుపతి,సుదర్శన్, రవి, అనిల్ సుదర్శన్, విజేందర్, ఐలయ్య, రాజు, పోషాలు, సతీష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పంట అధిక దిగుబడికి సేంద్రియ ఎరువు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (10) :** వ్యవసాయ క్షేత్రలలో నల్ల మట్టినివేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. భూసారం పెరగడానికి నల్ల మట్టి ఎంతో దోహదపడుతుంది. రసాయనిక ఎరువుల వాడకంతో భూమి సహజ గుణాన్ని కోల్పోతోంది. మోతాదు కు మించి రసాయనిక ఎరువులు వాడుతుండటంతో భూములు నిస్సారం అవుతున్నాయి. భూసారం పెరగ డానికి రసాయనిక ఎరువులు వాడే బదులు మట్టి,పశువుల పెడ,కోళ్ళ పెడ,గోర్ల, మేకల పెడని వాడితేమంచి ఫలితాలు వస్తాయని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. రసాయనిక ఎరువులతో పంట నాణ్యత లోపించ డమే కాకుండా పెట్టుబడి కూడా పెరుగుంది. పంటల సాగులో మెళకువలు పాటిస్తే పెట్టుబడి తగ్గడమే కాకుండా పంట దిగుబడి పెంచుకోవచ్చు ఇందులో భాగంగా ఎక్కువగా మట్టిని వాడితే ఆశించిన మేర రాబడి సాధించవచ్చునని వ్యవసాయ అదికారులు రైతులకు సుచిస్తున్నారు. ఈ మధ్య కాలంలో నల్ల మట్టి ని యంత్రలతో తవ్వించుకోనీ రైతులు తమ వ్యవసాయ భుములలో పోసుకోవటం కోసం ఆసక్తి చూపిస్తున్నారు. పలు చోట్ల రైతులు చెరులోని మట్టినీ సైతం తోటలలో వేయిస్తున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి,కోమటీకోండపుర్ , వర్షకోండ, కోజన్ కోత్తుర్, కేశాపుర్, ఇబ్రహీంపట్నం, డబ్బ,అమ్మకపెట్, ఎర్రపుర్ గ్రామలలో రైతులు పసుపు, మెక్కజోన్న తదితర పంటలు వేసె భుములలో నల్లమట్టి, కోళ్ళ,గోర్ల,మేకల, బర్ల పెడను కోనుగోలు చేసి పంటల అదిక దిగుబడి కోసం వేలల్లో ఖర్చు చేసి వేస్తున్నారు. రసాయన ఎరుల వాడకం కంటే సెంద్రియ ఎరు మేలనే అలోచన చేయటం లో రైతులు ముందున్నారు.





**పశువుల ఎరువు,మట్టితో భూసారం పెంపు....**

మట్టిని వ్యవసాయ భుములలో వేసుకుని కలియ దున్నితే భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంది. చెరువు మట్టిలో నత్రజని,పొటాష్, భాస్వరం, జింకు, బోరాన్, సేంద్రీయ కర్బనం, సూక్ష్మ పోషకాలు పెరిగి అధిక దిగుబడి వస్తుంది. సేంద్రీయ కర్బనం ఎక్కువగా ఉంటే మినరలైజేషన్ ఎక్కువగా జరిగి మొక్కల పెరుగుదలపై ప్రభావం చూపుతుంది. తేమను నింపుకునే శక్తిని పెంచుతుంది. నీటి వినియోగ సామర్థ్యం కూడా పెరుగుతుంది. 10 నుండి 15 శాతం ఎరువుల వినియోగం తగ్గుతుంది. పొలాల్లో ఎకరానికి 20 నుండి 25 ట్రాక్టర్ల మట్టిని పంట భుమిలో కలిపీ దుక్కిలో కలియ దున్నితే మంచి పంట చేతికి వస్తుంది.

**పంటకు ప్రయోజనాలు ఎన్నో...**

మట్టిని ఒక సారి వాడితే రెండు ముడు పంటల వరకు పంట పొలానికి పోషకాలు అందుతాయి. మట్టిని పొలాల్లో వేసుకోవడం వలన పొలాన్ని ఆమ్ల, క్షార గుణాలతో తటస్థంగామార్చుకోవచ్చు. నేలో లవణాల గాఢతతగ్గుతుంది. సూక్ష్మ, స్థూల పోషకాల స్థాయిలు పెరుగుతాయి. ముఖ్యంగా చెరువు మట్టిలో ఆల్గే వలన నత్రజని స్థాయి పెరిగి దిగుబడి పెరుగుతుంది. నేల గుల్లబారి నీటి పారుదల మెరుగవుతుంది. ఈ మట్టిలో సూక్ష్మ జీవులు ఎక్కువగా ఉండడం వలన నేలలో గాలి పరిమాణాన్ని, పోషకాలను పెంచుతాయి. ఎరువుల వాడకం చాలా వరకు తగ్గుతుంది. అన్ని రకాల పోషకాలను అందించి దీర్ఘకాలికంగా పంట పొలం ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది. మొక్కలు ఆరోగ్యంగా ఎత్తుగా పెరుగుతాయి. కిలో మట్టిలో ఉండే పోషకాలు నత్రజని 720 మిల్లీగ్రాములు, పొటాష్ 310 మిల్లీ గ్రాములు,భాస్వరం35మిల్లీ గ్రాములు, గంధకం 18 మిల్లీ గ్రాములు, జింకు 2.8 మిల్లీ గ్రాములు, బోరాన్ 0.8మిల్లీ గ్రాములు,కర్బనం 0.5 మిల్లీ గ్రాములు, మేలు చేసే సూక్ష్మ జీవులుసాంద్రత 308 గ్రాములు వరకు ఉంటుంది.

**నల్లమట్టి,కోళ్ళ,పశువుల ఎరువుకు పెరిగిన గిరాకీ....**

నల్లమట్టి,కోళ్ల పెడ,పశువుల ఎరువుకు మంచి గిరాకీ ఉంది ట్రాక్టర్ నల్లమట్టి కీ వేయ్యి పైన,కోళ్ళ ,పశువుల పెడకు దాదాపు 6 వేల వరకు ట్రాక్టర్ ట్రిపుకు ధర పలుకుతోంది. రైతులు వ్యవసాయ క్షేత్రంలో ఆసక్తి గా పంటకు వాడుతున్నారు. పలు గ్రామలలో గొర్రెల, మేకల ,అవుల మందలను రోజుల వారిగా ఎరువుకోసం తమవ్యవసాయ భుములలో రోజు కు రుపాయలు 5 వేల వరకు ఇచ్చి రాత్రి భుమి లో ఉంచుకోని ఎరువు చేసుకుంటు అదిక దిగుబడి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

**సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడి**

**ఆకు రాజ్ కుమార్ వ్యవసాయ అదికారి ఇబ్రహింపట్నం**



నల్ల మట్టి,పశువుల పెడ ను పంట క్షేత్రాలలో వాడడం వలన పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంది. కూరగాయల సాగుకు రైతులు ఎక్కువగా రసాయనిక ఎరువులు వాడుతున్నారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వలన పెట్టుబడి పెరగడమే కాకుండా మానవ ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తాయి. ప్రతి పంటకి మొతాదు కి మించి రసాయన ఎరువులు వాడుతన్నం కాబట్టి పెట్టుబదులు పెరుగుతున్నాయి కానీ పంటకి కావాల్సిన ముఖ్య పోషకాలు పంట తీసుకోలేకపోతుంది. ప్రతి వానాకాలం పంటకి ముందు సెన్ద్రియ ఎరువులు వాడినట్లితే నెలలో సహజంగా పోషకాలు లభ్యత పెరిగి భూ సారం పెంపుందించుకోవచ్చు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ క్యాషియర్ మక్సూద్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 10 :** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ క్యాషియర్ మక్సూద్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మక్సూద్ పుట్టినరోజు సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా,సహాయ కార్యదర్శి పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్,కుర్ర రాజేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జువ్వాడి రత్నకర్ రావు వర్దంతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బ గ్రామంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటాలు ఎర్పాటు చేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ భూష రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ దేశెట్టి శాంతిజీవన్ ,వీడిసి చైర్మన్ జన శంకర్ ,బైన నడిపి మల్లయ్య ,తేలు రమేష్, శ్రీధర్, గోపి, రాజేందర్, బొజ్జ పెద్ద మల్లయ్య, జైలు నడిపి నర్సయ్య, కరిపే కాశన్న, రాడే గంగాధర్, గొల్ల ఎర్రన్న, దుద్దుల గంగారెడ్డి, పుప్పాల శీను, తోట అశోక్ ,వల్లాడపు వెంకన్న లు ఉన్నారు.

# స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి

**చురకలు ప్రతినిధి,మెట్పల్లి, మే 10 :** మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా వ్యవసాయ మార్కెట్ అమాలి చాట జాడు కార్మికులకు మజ్జిగ పాకెట్లు మరియు కూల్ డ్రింక్ పాకెట్స్ పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మా నాన్నగారు మంత్రిగా ఉండగా కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక పనులు చేశారని పశు వైద్యశాల ఏర్పాట్లు చేశారని ఆయన కోరుట్ల నియోజకవర్గంలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన చేసిన అభివృద్ధి



పనులే ఇప్పటికి నడుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి విజయ్ జువ్వాడి చంద్రశేఖర రావు పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి ఎర్రోళ్ల హనుమాన్లు యమ రాజయ్య జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ తుమ్మలపల్లి రాంప్రసాద్ పూదారి నర్సాగౌడ్ మర్రి సహదేవ్ పిప్పిర రాజేష్ మోకిం షకీల్ లింగారెడ్డి బుర్ర మహేందర్ అన్నమయ్య నరేష్ జాకీర్ రమేష్ బత్తుల భరత్ పూదారి రాము పుల్ల రాజా గౌడ్ మహేందర్ యూట్యూబ్ రాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి

# జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివి

**చురకలు విలేకరి, రాయికల్, మే10:** దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమన్నారు. అనుక్షణం పేద



ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని, ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ నాయకులు బాపురపు నర్సయ్య, ఏద్దండి దివాకర్,బత్తిని భూమయ్య ,శంశీర్,వాసం దిలీప్, షాకీర్,కడకుంట్ల నరేష్,కొత్తపెల్లి గోపాల్,గుండేటి ఆనందం,రాకేష్ నాయక్,జక్కుల రవీందర్,సాయి, బాలరాజ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టంపై అవగాహనకే పోస్టర్ల ప్రదర్శనలు

**-సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



**చురకలు విలేకరి జగిత్యాల మే 10** : వృద్ధుల సంరక్షణ చట్టం పై అన్నివర్గాల్లో అవగాహన కల్పించేందుకు గోడ పోస్టర్లను,కరపత్రాలను రూపొందించి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అతికించి ప్రదర్శిస్తు న్నామని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా లోని జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ ల లోని పలు గ్రామాల్లో ఇబ్రహీంపట్నం,మల్లాపూర్,మెట్ పల్లి, కల్లూరు, కథలాపూర్,మేడిపల్లి, రాగోజిపెట్,పోరుమల్ల,తిప్పన్నపేట్, తిమ్మాపూర్,ఒడ్డాడు,రంగాపూర్,వెంకట్ రావు పేట తదితరపంచాయితీ కార్యాలయాల్లో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గోడలపై వృద్ధుల రక్షణ చట్టం అవగాహన పోస్టర్లను అతికించి ,కరపత్రాలని పంచుతున్నామన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లో ,గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తు వృద్ధురాలు సంరక్షణ పోస్టర్లని అతికిస్తూ,కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కౌన్సిలింగ్ ప్రతినిధులు పి.సి. హన్మంత్ రెడ్డి,దిండిగాల విఠల్ ఎం.డి. యాకూబ్,,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్,నాయకులు ఇంద్రయ్య,వెల్ముల ప్రభాకర్ రావు, స్వామి,రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ, సౌడాల కమలాకర్ పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యతోనే గుర్తింపు

**-మున్సిపల్ కమిషనర్ స్పందన**



**చురకలు విలేఖరి,జగిత్యాల, మే 10 :** విలువలతో కూడిన విద్యతోనే సమాజం లో గుర్తింపు వస్తుందని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు.వేసవి సెలవుల్లో బాల బాలికల కోసం మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 10 వరకు గీత విద్యాలయం ఆవరణలో నిర్వహించిన సంస్కార సాధన శిబిరం ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ఉన్న గొప్పతనమే సంస్కారమని అన్నారు.నేటి విద్యావిధానం లో కేవలం ర్యాంకుల వెంట పడి పిల్లలకు సంస్కారం అందించడం లో విఫలం అవడం వల్లే సమాజం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందన్నారు.ఈ నేపథ్యంలో మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి సెలవులను సద్వినియోగ పరిచేవిధంగా సంస్కార సాధన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పది రోజులపాటు విద్యార్థులు నేర్చుకున్న శారీరక,సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంఘ్ ఛాలక్ డా. అకుతోట శ్రీనివాసరెడ్డి,నగర సంఘ్ చాలక్ జిడిగె పురుషోత్తం, డా.చింత రమేష్,అశోక్ రావు,మహిపాల్ రెడ్డి, చంద్ర శేఖర్,శివ కుమార్, సంతోష్,రమేష్,రాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.



# డా:కాయితి శంకర్‌కు అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో సన్మాణం

**చురకలు విలేకరి,జగిత్యాల రూరల్,మే 10 :** సామాజిక సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డును టొలాసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ డాక్టర్ కాయితి శంకర్ కు ఏప్రిల్ 27న మహారాష్ట్ర నాసిక్ లో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయగా జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ డా:కాయితి శంకర్‌ను మాల సంఘ భవనంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ సమాజంలో తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేశారని తెలిపారు తాను నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరుటాలు చేశానని తెలిపారు ,కాని నేటికీ సమాజంలోని పేద ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాజ్యాంగం అమలులో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.సమాజంలో అసమానతలు కులవివక్ష అంటరానితనం నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో ప్రజలు అందరూ సమానమే అని తెలిపారు.తనను గౌరవించి సత్కరించిన వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఏదైనా సమస్యలు



వచ్చినపుడు వారి వెంట ఎళ్ళవేలలా ఉంటానని తెలిపారు ఈకార్యక్రమంలో ఎస్ ఎస్ డి జిల్లా కార్యదర్శి మెట్టు దాస్,పొట్ట రాజలింగం మాల సంఘం అధ్యక్షులు కండ్ల లక్ష్మణ్ ఉపాధ్యక్షులు దమ్మ నారాయణ ప్రధాన కార్యదర్శి పల్లె రవి , సభ్యులు ముద్దమల్ల లక్ష్మి రాజం కండ్ల చంద్రయ్య దమ్మ ముత్తయ్య, నర్సయ్య, కండ్ల గణేష్ ,కొడిపెల్లి విష్ణు వర్ధన్, కండ్ల కళ్యాణ్ ,పసుల చందు ,కొడిపెల్లి స్వప్న ,అంజవ్వ,అమ్మవ్వ, లచ్చవ్వ, మల్లవ్వ,రాజవ్వ పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి జువ్వాడి రత్నాకర్ రావు

**-జువ్వాడి రత్నాకర్ రావు ఆశయాలను కొనసాగిస్తాం**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,10** : కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వడి శేఖర్ రావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాలవద్ద గలమాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహం వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వడి శేఖర్ రావు లు విచ్చేసి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రతి ఏటా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు రత్నాకర్ రావు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు ఇందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శేఖర్ రావు లతో కలిసి ప్రారంభించారు అనంతరం జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానుభావులు రత్నాకర్ రావు అని స్వర్గీయ రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల కోసం పరితపించేవారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సింది ఉందని తాము తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రత్నాకర్ రావు ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడుతూ నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటామన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**-ఈ నెల 13వ తేదీన ఉదయం 11 గంటల నుంచి పరీక్ష**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 10 :**

ఈ నెల 13వ తేదీన పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పాలిసెట్ నిర్వహణపై ఆయా శాఖల అధికారుల తో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులకు జిల్లాలో ఈ నెల 13వ తేదీన ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు టీజీ పాలిసెట్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఏడు కేంద్రాలు.. 2136 మంది విద్యార్థులు.జిల్లాలో మొత్తం



2136 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో సీ సీ కెమెరా తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని పోలీసులను కలెక్టర్ ఆదేశించారు.పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని,ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సెస్, వైద్య అధికారులకు సూచించారు.సమావేశం లో అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, సెస్, ఆర్.టి.సి, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి నరసింహునికి ఘనంగా లక్ష తులసి పూజ

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నరసింహ గర్భ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి శని వారం లక్ష తులసీదళ అర్చనలు ఘనంగా నిర్వహించారు.దేవస్థానం ఎసీ,ఇఓ శ్రీనివాస్ సంకటాల నిర్వహణ లో, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల మండలి మార్గదర్శకత్వంలో, ఆస్థాన వేద పండితులు రమేశ శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసా చార్య,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, రమణాచార్య, వంశీ, కిరణ్ అర్చకులు, ఆర్చక పురోహితులు బొజ్జా సంతోష్ శర్మ సంపత్ కుమార్ శర్మ, రాజగోపాల్ శర్మ,సిబ్బంది ఆధ్వర్యంలో అష్టోత్తర శత (108) పుష్పార్చన కార్యక్రమాన్ని విధివిధాన సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.అశేష భక్తజనం పాల్గొన్నారు.

**నరసింహ జయంతికి విస్తృత ఏర్పాట్లు**

ప్రాచీన క్షేత్రమై, పలు ప్రత్యేక ప్రాధాన్యతలను సంతరించుకున్న వివిధ దేవాలయాల సముదాయంతో విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ ఆలయాలలో మే 11వ తేదీ ఆది వారం నరసింహ





నవరాత్రి ఉత్సవ వేడుకలలో చివరి ఘట్ట మైన నరసింహ జయంతి ఉత్సవాన్ని ఘనం గా జరి పేందుకు ఏర్పాటు చేస్తున్నారు. "ఉగ్రం వీరం మహా విష్ణుం జ్వలంతం సర్వతో ముఖంబీ నృసింహం భీషణం భద్రం మృత్యు మృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శత్రు జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకా శాలు కాని తొడలపై,సజీవము నిర్జీవ మూ కాని చేతి గోళ్ళతో, హిరణ్యకశిపుని చీల్చి భక్తజన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశు, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అవతారాలకు భిన్నమైన అవతారం. ఉగ్ర, యోగ నారసింహ స్వాములుగల ధర్మపురి దేవస్థానంలో నరసింహ నవరాత్రి ఉత్సవాల చివరి రోజైన జయంతి పర్వ దినాన సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక జన్మదిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.'వృషభే స్వాతి నక్షత్రే చతుర్దశ్యాం శుభదినే, సంధ్యా కాలే నిశాయుక్తే సంభోధ్భూతం నృకేసరి'బీ వైశాఖ శుక్లపక్ష చతుర్దశి స్వాతి నక్షత్ర ప్రదోషకాలంలో నరసింహుడు అవతరించాడు. ముఖ్యంగా నరసింహ జన్మ తిథి త్రయోదశి, జన్మ నక్షత్రం స్వాతి కలిసి వస్తున్న అపురూప దినాన నరసింహ జయంతి ఉత్సవంలో భాగంగా ఉదయాత్పూర్వం నుండి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పంచోపనిషత్ యుక్త పూజలు, సంభోద్భవకాల విశేష పూజలు, దీపోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. దేవస్థానం ఏసీ ఈఓ శ్రీనివాస్ సంకటాల, ధర్మ కర్తల మండలి, అర్చకులు, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశశర్మ ఆచార్యత్వంలో విశేష కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమైయున్నారు. నరసింహ జయంతి రోజున అభిషేకం, సంభోత్సవ పూజలు చేయించ దలచిన భక్తులు 516 రూపాయలు స్వయాన, డిడి, స్వయంగానైనా చెల్లించి, గోత్రనామాలు, చిరునామాలను తెలిపితే పూజలు వారిపేరున జరిపించి, ప్రసాదాదులు పోస్టు ద్వారా పంపగలమని ఈఓ శ్రీనివాస్ తెలిపారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి సంబంధించి విరాళాలు సమర్పించ దలచిన భక్తులకు, దాతలకు 80 (జి) కింద ఆదాయ పన్ను మినహాయింపు సౌకర్యం ఉందని శ్రీనివాస్ వివరించారు.

# జిల్లాలో పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

**-సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని పోలీసులు,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలి**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 10 :**

భారతదేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



తెలిపారు.శనివారం రోజున జిల్లాలోని వేములవాడ దేవస్థానం , నాంపెల్లి గుడి,మిడ్ మ్యానేర్ డ్యామ్ తో పాటుగా సిరిసిల్ల,వేములవాడ బస్టాండ్ లలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ జిల్లాలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగు తుందన్నారు.జిల్లాలోని బస్టాండ్లు, దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే,పర్యాటక ప్రాంతా ల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలి,ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్‌కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందిం చాలి.ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగల మన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని,అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు ,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమా చారాన్నే నమ్మాలన్నారు.

# ఘనంగాశ్రీ మార్కండేయ దేవాలయంలో 67వ వార్షికోత్సవం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 10 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాల యంలో 67 వవార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మార్కండేయ దేవాలయం లో గ్రామ పురోహితులు రాచర్ల హోస్లండ్లశర్మ ఆద్వర్యంలో శనివారం ఉదయం 9 గంటల నుండి గణపతి పూజ,గౌరీ పూజ,స్వస్తి పుణ్యాహవా చనం, నవగ్రహారాధన,మహా రుద్రా భిషేకం, పూర్ణాహుతి, ఆశీర్వచనం పూజా కార్యమాలను నిర్వహించారు .హెూమాన్ని పద్మాశాలి సేవ సంఘం తరపున గోషిక దాస్,రాపెల్లి అంభదాస్ దంపతుల చేతుల మీదుగా నిర్వ హించారు. అనంతరం పాల్గొన్న భక్త కోటికి తీర్థ ప్రసాద వితరన చేశారు. అనంతరం మధ్యాహ్నం 1:30 అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, సిరిపురం మహేందర్, పద్మశాలి సేవా సంఘం అద్యక్షులు రాపెల్లి దేవాంతం, ప్రతినిధులు ఆర్ఎంపి వైధ్యులు వనం ఏల్లయ్య, రమేష్, సుదాకర్, దూస



రాజేశం, మురళీ, తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 10 :** వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని బీఎస్పి వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ డిమాండ్ చేశారు, గర్జన పెల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల సీసీ రోడ్డు వేశారు. కానీ దానికి డివైడర్ లేదు కనీసం స్పీడ్ బ్రేకర్స్ కూడా ఏర్పాటు చేయలేదు. ఆ రోడ్డుకు ఇరువైపుల ఇండ్లు ఉండడం నిత్యం ఈ రోడ్డు రద్దీగా ఉండటం మూలంగా వచ్చి పోయే వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. కావునా పరిమితి కి మించి వేగంగా వెళ్ళడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ముందు జాగ్రత్తగా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు,కాలనీ వాసులు కోరుతు న్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి దావ పోచయ్య, బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య,గజ్జెల భూమయ్య,గజ్జెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డాటా ఎంట్రీ డబ్బులు వెంటనే చెల్లించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 10 :** ఇటీవల ప్రభుత్వం ప్రైవేట్ ఆపరేటర్లచేయించిన కులగనన డబ్బులు చెల్లించాలని ఆపరేటర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన సర్వే త్వరిత గతిన పూర్తి చేయుటకు ప్రైవేట్ డేటా ఎంట్రీ వ్యక్తులచే డేటా ఎంట్రీ చెపించాలి తెలుపగా ప్రైవేట్ వ్యక్తులు రాత్రి పగలు కష్టపడి వారం రోజుల్లో పూర్తి చేయగా వారి అప్లికేషన్ వారీగా రావలసిన డబ్బులు ఇంకా ఇవ్వలేదు. డేటా ఎంట్రీ పూర్తి అయి 4 నెలలు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో అట్టి డేటా ఎంట్రీ వ్యక్తులు నిరాశ చందటం జరుగుతుంది. ఇందులో తెలుసుకోవాలి విషయం ఏంటి అంటే సర్వే చేసిన ప్రభుత్వం ఉద్యోగులకు డబ్బులు రావడం ప్రైవేట్ వ్యక్తులకు రాకపోవడం డేటా ఎంట్రీ చేసి వాళ్ళు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక అయినా ప్రభుత్వం వెంటనే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు వెంటనే డబ్బులు విడుదల చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఉచితంగా అంబలి పంపిణీ చేయడం హర్షనీయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 10 :** వేసవిలో పిరమిడ్ వారు ఉచితంగ అంబలి పంపిణీ చేయడం హర్షనీయమని కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ అన్నారు. శనివారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాజ్ అండ్ ఫ్రెండ్స్ టెంట్ హౌస్ వద్ద బాటసారిలకు అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దాహర్తి తీర్చేది ఆకలి తీర్చేది ఒక్క అంబలి మాత్రమే అని పేర్కొన్నారు. ఇటువంటి అంబలిని రోజువారీగా పిరమిడ్ సంస్థ వారు పంపిణీ చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు అని అన్నారు. పిరమిడ్ వారు మరిన్ని ప్రజా ఉపయోగకర పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాజేశం, మాస్టర్ సత్యం, శ్రీనివాస్ సంతోష్ శంకర్ మచ్చ సంతోష్ యశ్వంత్ పుష్పలత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ గల ప్రదేశాలలో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 10 :** భారత సరిహద్దు లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో గల గోదావరిఖని బస్టాండ్ , మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జిఎం ఆఫీస్, గౌరవ కోర్ట్ పరిసరాలు మరియు ముఖ్యాగా ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్ మరియు డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరియు పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో గోదావరిఖని ఏసిపి మరియు ఇన్స్పెక్టర్ స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏసీపి తెలిపారు.ఇట్టి తనిఖీ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు భూమేష్ రమేష్ శ్రీనివాసులు, కోటేశ్వర్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**చురకను ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) మే 10 :** జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 17న గోదావరి కళాసంఘాల సమాఖ్య,

# 37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరవుతున్న, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,**
**-గోదావరి కళోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**
**-గోదావరి కళా,సంఘాల సమాఖ్య, అధ్యక్షులు కనకమ రమణయ్య**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 10 :** గోదావరిఖని పట్టణంలో ఈనెల 17న కళా సమైక్య సభ్యులందరి సహకారంతో, జరుగుతున్న గోదావరి కళా సంఘాల సమైక్య 37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని గోదావరి కళా సంఘాల సమైక్య అధ్యక్షులు కనకం రమణయ్య కళాకారులకు కళాభిమానులకు కళా పోషకులకు ప్రజలకు పిలుపునిచ్చారు, వేడుకల ఆవిర్భవ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారి, సతీమణి మానాలి ఠాకూర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక విభాగం అధికారులు, కళా రంగానికి చెందిన ప్రముఖులు ముఖ్యఅతిథిగా హాజరవు తున్నట్లు ఆయన వెల్లడించారు, గోదా వరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో, శనివారం గోదావరిఖని పట్టణంలోని సింగరేణి, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవరణలో గల స్ఫూర్తి భవన్లో కళా సంఘాలు కళాకారులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడారు, 17,వ తేదీన గోదావరిఖని పట్టణంలో ఆర్ సి ఓ ఏ క్లబ్బులో అంగరంగ వైభవంగా కళోత్సవ నిర్వహణ జరుగుతుందన్నారు, వివిధ కళా సంఘాల బాధ్యులు కళాకారులు,, వివిధ కళారూపాల ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు, కళాకారులు ముందుగానే వారిచ్చే ప్రదర్శనలు కళా సమైక్యకు అందజేయాలన్నారు, గోదావరి కళా సంఘాల సమైక్య వ్యవస్థాపకులు, బొంకూరి మధు, రేణిగుంట రాజమౌళిలు మాట్లాడారు, గోదావరిఖని పట్టణంలో గొప్ప సంకల్పంతో గోదావరి కళా సంఘాల సమైక్య ఆవిర్భావ దినోత్సవాలు ఏర్పాటు చేస్తున్నందుకు అభినందించారు, కార్యక్రమాలను విజయవంతం చేసుకోవాలని కళాకారులకు కళాభిమానులకు కళాపోషకులకు పిలుపునిచ్చారు, గోదావరి కళాశాల సమైక్య ఆవిర్భావ ఆవిష్కరణ గురించి వెల్లడించారు, కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో , వ్యవస్థాపక సభ్యులు బొంకూరి మధు, రేణిగుంట రాజమౌళి గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు, కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మాదరి వాసు, వివిధ కళా సంస్థల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు బోడకుంట వెంకటరాజ్యం, సోగాల వెంకటి, తిప్ప బత్తిని అంజయ్య, బీరుక,లక్ష్మణ్, ఎల్.వి రావు, పులిపాక దేవేందర్ (దేవా డ్యాన్స్ మాస్టర్) నాగుల శ్రీనివాస్, నూకల మొండయ్య, పోచమల్లు నాగరాజు, సురేష్, వడ్డేపల్లి సందీప్, బట్టల గీత, లలిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లను సరి చేయించిన మాజీ జెడ్పిటిసి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 10 :** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ తీగలను ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి సరి చేయించారు. కల్వచర్ల గ్రామంలోనీ గణేష్ నగర్ లో విద్యుత్ తీగలు కిందికి ఉండడంవల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాటిని సరిచేయాలని గణేష్ నగర్ వాసులు మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి కి తెలియజేయగా వెంటనే సొంత ఖర్చుతో జె సి బి నీ ఏర్పాటు చేసి విద్యుత్ అధికారులతో మాట్లాడి లైన్ మెన్ లు ఆకుల శీనువాస్, ప్రభాకర్ పర్యవేక్షణలో వైర్లను సరి చేయడం జరిగింది. ఇట్టి పనులకు గ్రామస్తులు కూడా సహకరించారు. విషయం తెలిసినా వెంటనే సమస్యను పరిష్కరించిన మాజీ వెంకటరమణ రెడ్డికి, విద్యుత్ అధికారులకు, లైన్మెన్ లకు గ్రామ ప్రజలు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేము కనకయ్య,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా శని త్రయోదశి వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 10 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఉదయం శని త్రయోదశి వేడుకలు బొందుగుల మార్కేండేయా గుప్తా ఆద్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా ఆలయంలోని శివుడి రాతి విగ్రహానికి పంచామృతాల తో అబిషేకం, శ్రీ ఆంజనేయస్వామి వారికి చందనం పూసి పూలతో ఆలంకరణ చేసి పత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికీ వివిధ రకాలు తయారు చేసిన ప్రసాదాలను సమర్పించుకున్నారు.పాల్గొన్న భక్తులకు తీర్ధప్రసాదాలను వితరణ చేశారు.ఈ పూజ కార్యక్రమం వలన ఏలినాటి శని ప్రభావం ఉపశమనం కలుగుతుందని శాస్త్రం చెబుతుంది.ఈ కార్యక్రమం లో చకిలం నారాయణ గుప్తా, బండారి బాల్ రెడ్డి, గుండాడి వెంకట్ రెడ్డి, గన్న బాల్ రెడ్డి, పారిపెల్లి బాల్ రెడ్డి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సంఘీభావ ర్యాలీ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 10 :** భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్కు మద్దతుగా శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని మట్టుపెట్టేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలన్నారు. శాంతికాముకులైన భారత ప్రజలు పాకిస్తాన్ కు స్నేహ హస్తాన్ని చాచినప్పటికీ పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాదులు పదే పదే భారతదేశంపై దాడులకు తెగబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత సైన్యానికి మద్దతు తెలుపడానికి పాత్రికేయుల పక్షనా సంఘీభావ ర్యాలీని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి

**-జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 10 :** భారత సైన్యానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని శనివారం జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బిఆర్ఎస్ శ్రేణులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత సైన్యానికి మద్దతుగా భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని, దేశ ప్రజలందరూ వారికి అండగా ఉంటారన్నారు. అనంతరం కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు టిటిడి బోర్డు సభ్యులుగా ఉన్న సమయంలో కోదండ రామాలయానికి మంజూరు చేసిన రూ. 10లక్షల నిధులతో నిర్మిస్తున్న భజన మందిరం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాల ఆనందావు, వోల్లెం మల్లేశం, తుమ్మగంగాధర్, దేవేందర్నాయక్, శీలం ప్రియాంక ప్రవీణ్, చింతల గంగాధర్, అనురాధ, శిరీష, వెంకటేశ్వర్రావు, నీలి ప్రతాప్, గాజుల శ్రీనివాస్, ప్రతాప్, ఆదిరెడ్డి, హరీష్, వేణు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మ్యాంగో మార్కెట్లో శ్రమ దోపిడీ

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 10 :**

జగిత్యాల మామిడి మార్కెట్ కు జాతీయ స్థాయిలో పేరుంది.ప్రతి ఏటా కోట్లలో మామిడి వ్యాపారం జరుగుతోంది.జగిత్యాల,నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కామారెడ్డి, వరంగల్ తదితర జిల్లాలతో పాటు తెలుగురాష్ట్రాలు, ఇతర రాష్ట్రాల్లో పండించిన మామిడి పంట జగిత్యాల మార్కెట్లోకి తీసుకువచ్చి రైతులు విక్రయిస్తారు.అయితే ఈ మార్కెట్లో సిండికెట్ మూలంగా ధర అనుకున్న స్థాయిలో రావడం లేదని మామిడి రైతులు వాపోతున్నారు.ఇక్కడి మామిడి తోటలను గుత్తకు తీసుకున్న గుత్తేద్దారులు మామిడి కాయలను ఇతర రాష్ట్రల నుండి కార్మికులతో తెంపిస్తుంటారు.మ్యాంగొా మార్కెట్లోకీ వాహనాల్లో తీసుకువచ్చిన మామిడి కాయలను అన్ లోడ్ చేయడం, కాయలను వివిధ రకాలుగా వేరు చేయడం, తూకం వేయడం, పెట్టెల్లో భద్రపర్చడం, మళ్ళీ లారీల్లో లోడ్ చేయడం వంటి పనులను లోకల్ లేబర్స్ పాటు ఇతర ప్రాంతాల కార్మికులతో గుత్తే దారులు చేయిస్తుంటారు. ఉత్తరప్రదేశ్,బీహార్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, జార?ండ్, మహారాష్ట్ర ల నుండి వచ్చిన వలస కార్మికులను మామిడి గుత్త దారులు తమ తోటలో మామిడి కాయలు తెంపుకున్నాక డబ్బులు ఇవ్వట్లేదని ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేష్ పేర్కొన్నారు. శనివారం వెన్న మహేష్ ను వలస కార్మికులు కలిసి ఈ విషయం గూర్చి విన్నవించగా స్పందించిన ఆయన మ్యాంగో మార్కెటును సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు. గుత్తేదారులతో మాట్లాడినట్లు తెలిపారు. వేసవి కాలంలో శ్రమకోర్చి కుటుంబాల పోషణ కోసం ఇతర రాష్ట్రాల నుండి



వచ్చి తోటలోని మామిడి కాయలు తెంపి కష్టపడ్డప్పటికి మాకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కూలీలు ఆవేదన పడుతున్నారని తన దృష్టికి తీసుకువచ్చారాని, అలాగే డబ్బులు ఇవ్వకుండా శ్రమదోపిడీకి గురిచేస్తున్నారని చాలా పిర్యాదులు వచ్చాయాని మహేష్ తెలిపారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్నా గుత్తేద్దారులు వెంటనే కూలీల డబ్బులు చెల్లించాలని మహేష్ డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు మార్కెట్ ను సందర్శించి కార్మికులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని, అలాగే పనులు చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుత్తే దారులు, మామిడి రైతులను చట్ట పరమైన చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని వెన్న మహేష్ డిమాండ్ చేశారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం

**-జగిత్యాల ఐఎంఏ అధ్యక్షులు డా. గూడూరి హేమంత్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 10 :** సర్వైకల్ క్యాన్సర్ ముక్త్ భారత్ కొరకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. స్థానిక ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల శాఖ, జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సి.పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్. జి. శ్రీలత మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో జరిగిన వ్యాక్సినేషన్ లో 52 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ పద్మ రాథోడ్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అగ్నివీర్‌కు అభినందనలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 10 :** జగిత్యాల రూరల్ మండలంలోని హబ్సీపూర్ గ్రామానికి చెందిన రామడుగు మనోహర్ అగ్నివీరక్కు ఎంపిక కాగా శనివారం ఆయనను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి ప్రవీణ్ అభినందించారు.ఈ సందర్భంగా రామడుగు మనోహర్ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడి మృతి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 10 :** మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాదం నాగరాజు (32) కరెంట్ పనుల వ్యవసాయ క్షేత్రంలో స్తంభం ఎక్కాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా పూర్తి వివరాలు పోలీసులు తెలియజేయాల్సి ఉంది.

## మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివి



**చురకలు విలేకరి, రాయికల్, మే10 :** దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమన్నారు. అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని,ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ నాయకులు బాపురపు నర్సయ్య,ఏద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,శంశీర్,వాసం దిలీప్,షాకీర్,కడకుంట్ల నరేష్,కొత్తపెల్లి గోపాల్,గుండేటి ఆనందం,రాకేష్ నాయక్,జక్కుల రవీందర్,సాయి,బాలరాజ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎంఈఓ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 10 :** జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారిగా నూతనంగా నియమితులైన డి .చంద్రకళ శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 10 :** జువ్వాడి రత్నాకర్ రావు ప్రజా నాయకుడని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో గల రత్నాకర్ రావు విగ్రహానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రి రత్నాకర్ రావు ప్రజల నాయకుడని, పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని, రత్నాకర్ రావు పేదలకు అండగా ఉండాలని నిరంతరం తాపత్రేయపడేవారని, ధర్మపురి ప్రాంతానికి త్రాగు,సాగు రంగాలతో పాటు,విద్య,వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు మరువలేని వన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రత్నాకర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ గత పాలకులు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,వచ్చే ఏడాది లోపు రత్నాకర్ రావు విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పట్టణంలోని నడి ఒడ్డున ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని, పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులను జారీ చేసిందని,ఒక్క జగిత్యాల జిల్లాలోనే 45 వేల మందికి లబ్ధి చేకూరింద న్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో ధర్మపురి నియోజకవర్గంలో రైతాంగానికి సాగునీటి సమస్యలను పరిష్కరించడం తో పాటు,లక్ష్మీ నరసింహస్వామి సంస్కృతాంధ్ర కళాశాల పున: ప్రారంభం చేయడం జరిగిందని,ధర్మపురి క్షేత్రాన్ని యాదాద్రి వలే తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,రాబోయే గోదావరి పుష్కరాలను నభూతో:నభవిష్యత్ అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహిస్తామని ఇప్పటికే గోదావరి పుష్కరాల ప్రస్తావనను చట్టసభలో తీసుకువచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో గీత సంపూర్ణ హవన యజ్ఞం

**-అందరూ ఆహ్వానితులే**
**-భక్తితో పాల్గొనండి**
**-20ఏళ్లుగా రోటిగూడెం శ్రీహరి మౌనస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు**
**-గ్రామ ప్రజల సుభిక్షం, లోక కళ్యాణార్థమే-నిర్వాహకులు గణముక్కుల రాజమౌళిచారి**



**చురకలు ప్రతిని ధి కమాన్ పూర్ మే 10 :** గత 20 ఏళ్లుగా ప్రతి వైశాఖ పౌర్ణమి రోజున కల్వచర్ల గ్రామంలో రోటిగూడెం శ్రీహరి మౌనస్వామి వారి ఆధ్వర్యంలో గణముక్కుల రాజమౌళిచారి నేతృత్వంలో, పుర ప్రముఖులు, గ్రామ భక్తుల సహకారంతో 2005వ సంవత్సరం మే 25 నుండి మొదలు నిరంతరాయంగా లోకకళ్యాణార్థమై గీత హవన యజ్ఞం నిర్వహిస్తున్నారు. మొదట గ్రామ ఇలవేల్పు వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో మూడు పర్యాయాలు నిర్వహించి, ప్రస్తుతం మెయిన్ రోడ్ లోని తన వెల్డింగ్ షాపు ఆవరణలో గ్రామంలోని జంటలను భాగస్వామ్యం చేసి, శ్రీహరి మౌనస్వామి వారి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రవచనాలను భోధిస్తూ, తీర్థప్రసాదాలతో పాటు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఏడూ రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఈయేడు ఆదివారం మొదటిరోజు స్త్రీమూర్తులచే కుంకుమ పూజ, భక్తులచే గురుపూజ, సోమవారం పౌర్ణమి రోజు ధ్వజారోహణం, తులసి పూజ, గోపూజ, గీత హవనయజ్ఞం, భగవద్గీత ప్రవచనాల పఠనం, శ్రీహరి మౌనస్వామి ఆశీర్వాదాలు, తీర్థ, ప్రసాదాలు, సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేసే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే. కాగా గత 20 సంవత్సరాల నుంచి లోక కళ్యాణార్థం, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసమే, రోటి గూడెం వాస్తవ్యులు శ్రీహరి మౌనస్వామి గారి బృందాన్ని ఆహ్వానించి, ఆథిత్యమిచ్చి తన మిత్ర బృందం, గీతా భక్తులు, హనుమాన్ దీక్ష పరుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న గణముక్కుల రాజమౌళిచారిని గ్రామస్తులు, భక్తజనం అభినందిస్తూ, భగవద్గీత భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు

# విశ్వ బ్రాహ్మణ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సుల్తానాబాద్) మే 10 :** విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చదువుల్లో రాణించాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్ర కుమార్ అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో పెద్దపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార కుటుంబాల పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించి చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సాహక బహుమతులు అందించి ఘనంగా సన్మానించారు. పెద్ద పెల్లి జిల్లా స్వర్ణకార, సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘం సహకారంతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన పలువురు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తారనే సంకల్పంతో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం చేరుకునేలా కృషి చేయాలని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి స్థానానికి ఎదిగేందుకు తామందరూ కృషి చేస్తామని అన్నారు.అనంతరం సినీ నటులు సంపూర్ణేష్ బాబు, బలగం రాజయ్య, అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, పెద్దపల్లి



జిల్లా సుల్తానాబాద్ పట్టణ కోశాధికారి కనపర్తి భాస్కరాచారి, జిల్లా రాష్ట్ర నాయకులు కందుకూరి పూర్ణాచారి, సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు పొలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, ఉపాధ్యక్షులు కందుకూరి ఈశ్వరా చారి, చిరు మోజు వీరాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్, వేణు, బెజ్జంకి రవి, చందు, మహేందర్, శ్రావణ్,సదానందం, శ్రావణ్,రాజేందర్, వెంకటస్వామి, , కట్ట సత్యం, బొజ్జ సంతోష్, రవీందర్, లతోపాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కుల బాంధవులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో
# దేశానికి ఆదర్శంగా తెలంగాణ



**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 10 :** అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన సనుగుల తిరుపతి ఇటీవల కరెంటు షాక్ తో మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 వేల చెక్కును, 4 లక్షల 50 వేల బాండ్ ను శనివారం వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపరిహార చెక్కు కుటుంబానికి కొంత ఆర్థికంగా అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని విధంగా నిరంతర విద్యుత్ అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని, జగిత్యాల పట్టణం లో 60లక్షలతో నూతన కరెంట్ స్తంభాల ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఏ డి ఈ జవహర్ నాయక్, నాయకులు వెంకట్రాజం, సాగర్ రావు,సొల్లు సురేందర్,శ్రీనివాస్ రెడ్డి,సుషీన్,అంజన్న, అంజి రెడ్డి, టిఆర్వికెఎస్ డివిజన్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెంపల్లి చిరుతల కళాకారుల
# ప్రపంచ రికార్డు ప్రదర్శన



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 10 :** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన 15 మంది చిరుతల కళాకారులు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ప్రదర్శనలో పాల్గొని గ్రామ కీర్తిని చాటారు. గురువారం జరిగిన ఈ ప్రదర్శనలో రాష్ట్రవ్యాప్తంగా 600 మంది కళాకారులు పాల్గొనగా, మన్నెంపల్లి కళాకారులు తమ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారు. కళాకారులకు అనిల్ గౌడ్ సాయం మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, కళాకారులకు కావాల్సిన కళాత్మక వస్త్రాలను సొంత ఖర్చులతో అందించారు. శనివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కళాకారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రాచీన కళల సంరక్షణ, కళాకారుల గుర్తింపు కోసం తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

**శ్రీ చెన్నకేశవ కళాకారుల సంఘం నేతృత్వం..**

శ్రీ చెన్నకేశవ కళాకారుల సంఘం అధ్యక్షుడు నాంపల్లి శంకరయ్య, పంతులు రావుల మల్లేశం ఆధ్వర్యంలో 15 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సాఫల్యం గ్రామానికి గర్వకారణమని అలాగే మమ్మల్ని ప్రోత్సహించిన మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ కి మా కళాకారుల తరపున కృతజ్ఞతలు శంకరయ్య,మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ కళాకారుల ప్రతిభను ప్రపంచ స్థాయిలో చాటింది. ఈ కార్యక్రంలో కళాకారులు దుర్గం జంపయ్య, పార్నంది రాజయ్య,కెమెరా కనకయ్య,నాంపల్లి తిరుపతి, పార్నంది మల్లేష్,కెమెరా రాజకుమార్ , సుధగోని తిరుపతి, గట్టుగారి లక్ష్మయ్య,కోయడ తిరుపతి,బినపెల్లి బాలయ్య, తాళ్ళపెల్లి ఎల్లయ్య,తాళ్ళపెల్లి భూమయ్య, కెమెరా చంద్రయ్య, కెమెరా రాజవీరు,మరియు గ్రామస్థులు అశోధ అంజయ్య,నార్ల అశోక్,కోయడ రాములు,గుర్రం జగదీష్, కొలిపాక రాజమొగిలి, సుధగోని శ్రవణ్ కుమార్,నాంపల్లి చంద్రమొగిలి, బిల్లా గోపినాథ్,నాంపల్లి జగన్,కొలిపాక శశికాంత్,కొలిపాక కుమార్,కెమెరా అనీల్ తదితరులు పాల్గొన్నారు.